19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు : 8

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండ

**చురకలు విలేకరి, బీర్ పూర్, ఆగస్టు 29 :** భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీర్పూర్ మండలంలోని రోళ్లవాగు మెయిన్ కెనాల్కు గండి పడటంతో స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం కమ్మునూరు, కలమడుగు బ్రిడ్జి వద్ద గోదావరి వరద తీవ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తీవ్రత ఎక్కువగా ఉన్న అదృష్టవశాత్తు ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని, అధికార యంత్రాగం నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తూ ఏలాంటి నష్టం జరగకుండా చూశారన్నారు. వరద నీరు చేరి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సంబంధిత అధికారులు పంట నష్టం అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపాలన్నారు. తన



ప్రజాజీవితంలో కలమడుగు, కమ్మునూరు, బోర్నపల్లి, బాదనకుర్తి వంతెనల నిర్మాణం చేపట్టడం సంతృప్తినిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్, కలమడుగు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన గ్రామాల్లో మెరుగైన

## వసతుల కల్పనకు కృషి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 29 :** గిరిజన గ్రామాల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిణి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వివిధ శాఖల అధికారులతో గిరిజన గ్రామ పంచాయితీల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మండలాల వారిగా 23 అప్ డేషన్ తాండాలను గుర్తించామని, తాండాల్లో విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజీలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, పశు వైద్యశాలల నిర్మాణం మౌళిక వసతుల కల్పనకు రూ.81 కోట్ల అంచనాలను సమీక్షించినట్లు తెలిపారు. అంశాల వారిగా వాటికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని, ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మంథని నియోజక వర్గ ప్రజలకు

## సేవలు అందించడమే నా భాగ్యం

**-ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా**

**- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29 :** మంథని నియోజకవర్గం లోని ప్రజలకు సేవ చేసే భాగ్యం దేవుడు కల్పించాడని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు అన్నారు అలాగే మంథని నియోజకవర్గంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే తమ ధ్యేయమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తనని, ప్రజా ప్రభుత్వంలో చివరి లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, నియోజక వర్గానికి నేను పాలకున్ని కాదు మీ సేవకున్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి



శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఒక కోటి 21 లక్షల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మంథని ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పాటుపడమే ధ్యేయంగా పనిచేస్తానని, ఈ నియోజకవర్గంలోని చివరి లబ్ధిదారునికి సైతం సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంలో అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన మాటక అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డిఓ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ ఎలక్ట్రికల్ నియంత్రణ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సీనియర్ న్యాయవాది శశి భూషణ్ కాచే, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యువజన విభాగం పట్టణ శాఖ అధ్యక్షుడు పెంటరి రాజేందర్, జిల్లా ప్రధాన

-2లో

## స్థంభంపల్లి, పాశిగాం శివారులో ఎడ్యుకేషన్ హబ్





**-ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, డి, ఈడీ, బి, ఈడీ,**
**ఫారా మెడికల్, లా కాలేజీ ల ఏర్పాటు**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 29 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి, పాశిగాం రాష్ట్ర రహదారి సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, డి ఈడీ,బి,ఈడీ,లా,కాలేజ్ ఫారామెడికల్ విద్యాసంస్థలను రాష్ట్ర సంక్షేమశాఖద్వారా ఏర్పా టు చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం ఈ విద్యాసంస్థలు నెలకొల్పనున్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. సంక్షేమ శాఖద్వారా 200కోట్ల నిధులు మంజూరి చేయడానికి సిద్ధంగాఉన్నామని, దీనికి సంబందించి ప్రత్తిపాదన లు రూపొందించి త్వరితగతిన చర్యలు తీసుకొనుటకు అధికారులను ఆదేశించినట్లు రెండు నెలలలోపు ప్రభుత్వ అనుమతి పొంది విద్యాసంస్థల ఏర్పాటుకు పునాది వేయనున్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. దాదాపు 3 వేల మంది విద్యార్థులకు కో ఎడ్యుకేషన్ ద్వారా ఈ విద్యా సంస్థల్లో చదువుకునే అవకాశం కలుగుతుందని,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు సదూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా అన్ని హంగులతో అందుబాటులో ఉండేవిదంగా విద్యాసంస్తలు నెలకొల్పనున్న ట్లు, స్థంభంపల్లి, పాశిగాం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న ఈ ప్రభుత్వ భూమిని అవసరం మేరకు తీసుకొని ఈ ప్రాంతాన్ని సరస్వతీ

-2లో

## ఘనంగా అల్ఫోర్స్‌లో కుంకుమ పూజ

**చురకలు ప్రతి నిధి కరీంనగర్, ఆగస్టు, 29:**

కుంకుమ పూజ ద్వారా మహిళలకు సౌభాగ్యం కలగడంతో పాటు కుటుంబంలో ఆనందం చోటు చేసుకుంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజున సాయంకాలం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైనటువంటి కుంకుమ పూజ మహెూత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తన తల్లి అయినటువంటి పార్వతి దేవి లో ఒడిలో వేడుకలను జరుపుకుంటూ తన తల్లికి ఇష్టమైనటువంటి కుంకుమ పూజను సైతం స్వామివారి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. కుంకుమ పూజ వలన కుటుంబంలో అష్టైశ్వర్యాలతో పాటు విజయాలు సిద్ధిస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు కుంకుమ పూజ వలన మహిళల మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయని మరియు ప్రేమ ఆప్యాయతలను పెంపొందిస్తాయని వారు చెప్పారు విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల ఆరంభం నాటి నుండి స్వామివారికి ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని ఆనందోత్సవాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం



ఒక గొప్ప ఆనవాయితీగా వస్తున్నదని ఆ ఆనవాయితికి ఎటువంటి ఆటకం లేకుండా ఈ సంవత్సరం సైతం కుంకుమ పూజ మహెూత్సవాన్ని శాస్త్రోక్తంగా మరియు వేడుకగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. కుంకుమ పూజలో భాగంగా శ్రీ లలితా మాత సహస్రనామ పారాయణం చేశారు మరియు మహాలక్ష్మి అష్టోత్తరంతో కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించారు. ప్రాంగణాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు.కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మహిళలందరికీ టిఫిన్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన చల్లూరు పంచాయితీ కార్యదర్శి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 29 :** లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి సంఘటన శుక్రవారం కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో ఇంటి నిర్మాణం పర్మిషన్ కోసం పంచాయతి కార్యదర్శి కుంభం నాగరాజు ను సంప్రదించగా బాధితుల నుండి 20 వేలు రూపాయలు డిమాండ్ చేయగా బాధితురాలు ఏసిబి అధికారులను ఆశ్రమించాడు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు గ్రామపంచాయతీ కార్యాలయంలో బాధితురాలు నుండి 20వేలు లంచం తీసుకుంటున్నగా ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే నేరుగా 1065 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారమిచ్చిన వారికి పేరు గోపియంగా ఉంచుతామని తెలియజేశారు. లంచం డిమాండ్ చేసి వేధిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పట్టుబడ్డ కార్యదర్శి నాగరాజు తెలిసిన వెంటనే గ్రామస్తులు గ్రామపంచాయతీ ముందు టపాసులు వేసి సంబరాలు చేసుకున్నారు.

### మంథని నియోజక వర్గ ప్రజలకు

## సేవలు అందించడమే నా భాగ్యం

**మొదటి పేజీ తరువాయి...** కార్యదర్శి నూకల బానయ్య, మాజీ సర్పంచ్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, జిల్లా నాయకులు జనగామ నర్సింగరావు, గోటికార్ కిషన్ జి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మాజీ కౌన్సిలర్లు వికె రవి, లింగయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, నాయకులు సది, బీసీ సెల్ నాయకులు శ్రీనివాస్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ లు దోరగొర్ల శ్రీనివాస్, సేమంతుల ఓదెలు నాయకులు ఎల్లంకి వంశీ, రాం రాజశేఖర్, కర్ణ కృష్ణా, ఉదారి శంకర్, అనిల్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు ఆర్ల నాగరాజు, నూకల కమల్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### స్థంభంపల్లి, పాశిగాం శివారులో ఎడ్యుకేషన్ హబ్

**మొదటి పేజీ తరువాయి...**నిలయంగా తీర్చిదిద్దు తామని రాష్ట్ర మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ సెక్రటరీ అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఆర్డీఓమధుసూదన్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొ న్నారు.

## మా తాతయ్య దీవెనతోనే ఎంపీ నయ్యాను

### -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29. మా తాతయ్య పైనుండి దీవెనలతోనే నేను పెద్దపెల్లి ఎంపీ నయ్యానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి అవసరమైన కుర్చీలు కాక వెంకటస్వామి పేరుమీద పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పంపిణీ చేశారు. అదేవిధంగా హాస్పిటల్‌లోని పరిస్థితులను గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే కలెక్టర్ తో మాట్లాడి వాటిని తొలగించడానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తానని, మెరుగైన ఆరోగ్య వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి తాము ముగ్గురం అనగా మా పెదనాన్న వినోద్ తండ్రి వివేక్ లతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సేవలు చేయడం మా అదృష్టమని వంశీ అన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ పరిధిలో నాన్ రెసిడెన్స్ ఓట్లను తొలగించాలి

**కరీంనగర్, ఆగస్టు 29:-** ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల జాబితాలో జనాలు తక్కువగా, ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ఇది ఎవరిలోపమని ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల సమీక్ష సమావేశానికి ఎంఐఎం పార్టీ పక్షాన గులాం అహ్మద్, బర్కత్ అలీ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వచ్చిన వారి ఓట్లను గుర్తించి, దేశంలో ఒకే చోట ఒక ఎన్నికకు ఒకేసారి ఓటు వేసేలా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ కు తద్వారా బోగస్ ఓట్ల ఏరివేత సాధ్యమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో ఓటు వేస్తూ.. వారి సొంత రాష్ట్రాల్లో అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు అక్కడ సైతం ఓట్లు వేస్తున్నారని, ఇలాంటి డబుల్ ఓటింగ్ విధానం జరగకుండా నిరోధించాలన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల జాబితాలో సుమారు 40వేల ఓట్లు గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న వారి ఓట్లు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారి ఓట్లు కలిగి ఉన్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్లో ఎంతమంది ఉన్నారు ఎన్ని ఓట్లు ఎక్కువగా ఉన్నాయి వాటిని జల్లెడ పట్టి బిఎల్వోలు గుర్తించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రామ, డివిజన్ స్థాయి స్థానికులతో విచారణ జరిపి లేదా వివిధ పార్టీల నాయకులు లేదా కుల సంఘాల ప్రతినిధుల సహాయంతో వివరాలు తెలుసుకొని చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. బ్రతికి ఉన్న వారి ఓట్లు గల్లంత కాకుండా ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు ఒక డివిజన్ పరిధిలోని ఒక ఇంటిలో వారి ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రంలో పరిధిలో ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని, రెండు కేంద్రాల్లో ఓట్లు ఉండడంతో ఓటు వేసే బాధ్యత తగ్గి పోలింగ్ శాతం తగ్గడానికి కూడా కారణమవుతుందన్నారు.

# సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29:** సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికా రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు.



హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతి నిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజీ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## పోలీసుల మానవత్వం : పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించిన హోంగార్డు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 29:** విధి నిర్వహణలో ఉన్న పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ రోజు కరీంనగర్ మార్కెట్‌లో ఒక వ్యక్తి పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించి తమ నిజాయితీని నిరూపించుకున్నారు. మార్కెట్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో విధులు నిర్వహిస్తున్న



హోంగార్డు ఎ. నర్సయ్యకు ఒక పర్సు దొరికింది. దానిని పరిశీలించగా, అందులో రూ. 6500 నగదు, 8 వ్యక్తిగత మరియు బ్యాంక్ కార్డులు ఉన్నాయి. కార్డులపై ఉన్న వివరాల ఆధారంగా అది మానుకొండూరు మండలం, గంగిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించారు. అనంతరం, ట్రాఫిక్ ఎస్సై సురేష్ సమక్షంలో ఆ పర్సును దాని యజమానికి సురక్షితంగా అందజేశారు. పోలీసుల నిజాయితీ, అంకితభావం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సాయం కోసం వచ్చిన బోటు బోల్తా

**మెదక్,ఆగస్ట్29(చురకలు):**మెదక్ జిల్లాలో ఆర్మీ జవాన్లకి పెను ప్రమాదం తప్పింది. రెస్క్యూ కోసం ట్రయల్ వేస్తుండగా బోటు బోల్తా పడింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జవాన్లను రక్షించేందుకు రంగంలోకి దిగారు. తాళ్ల సాయంతో జవాన్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కాగా ఈ నెల 27న వినాయకుని విగ్రహం కొనుగోలు చేసేందుకు కామారెడ్డి జిల్లా లింగంపల్లి గ్రామానికి చెందిన 8 మంది చిన్నారులు మెదక్ కు వచ్చారు. భారీగా కురిసిన వర్షాలతో పోచారం వరద ఎక్కువ కావడంతో మూడు రోజులుగా పోచమ్మ రాల్ గ్రామంలో చిన్నారులు తలదాచుకున్నారు. మూడు రోజులుగా గ్రామస్థులు 8 మంది చిన్నారుల ఆలన పాలన చూసుకున్నారు. ఈ క్రమంలో చిన్నారులను ఆర్మీ అధికారులు వారి ఇంటికి పంపేందుకు ప్రయత్నం చేయగా విఫలం అయ్యింది. దీంతో తిరిగి మెదక్ లోని పునరావాస కేంద్రానికి చిన్నారుల ను తరలించారు. కాగా మెదక్ జిల్లాలో కుండపోత వర్షాలు వణికించిన విషయం తెలిసిందే. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి.

# జల కళ...!గోదావరికి భారీగ వరదనీరు

**-కళకళ లాడుతున్న చెరువులు,కుంటలు**
**మత్తడులు దుంకుతున్న చెరువులు**
**-చేపల రక్షణకు గంగపుత్రుల చర్యలు**
**-చెరువులు,కుంటలు పరిశీలించిన అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (29) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గోదావరి నది కి భారీగా వరద నీరు చేరుతుంది. వరద నీరుతో చెరువులు కుంటలు జలమయమై పలుచోట్ల మత్తడులు దూకుతున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో గోదావరి నది జిల్లాలో మొదలుకాగా ఎర్దండి,ములరాంపుర్, బర్దిపుర్ వేములకుర్తి,యామపుర్,ఫకిర్ కోండాపుర్ గ్రామాల శివర్ల నుండి ప్రవహిస్తుంది.ఇటీవల జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ములరాంపుర్ గ్రామ,నిర్మల్ జిల్లా మామెడ మండలంలోని పోన్ కల్ గ్రామల మధ్యలో నిర్మాణం చేసిన సదర్ మాట్ బ్యారేజీ 55 గేట్ల నుండి భారిగ వరదనీరు దిగువకు వస్తోంది.ఎగువన ఉన్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు రావడంతో సంబంధిత అధికారులు గోదావరిలోకి లక్షల క్యూసెక్కుల నీటిని వదిలివేయడం తో రెండు రోజులుగా గోదావరి నది భారీగా వరద నీరుతో జలకళ సంతరించుకుంది.నేటి ప్రవాహం పెరగడంతో రైతులు ఆనందోత్సవం నెలకొంది .వరద నీరు పెరిగింది గోదారి నది పరివాహక ప్రాంతాల ను జిల్లా అధికార యంత్రాంగం ఆదేశానుసారంగా మండల అధికారులు,ప్రజలను అప్రమత్తం చేశారు.

**చెరువులు,కుంటలకు జలకళ...**

నెల క్రితం వరకు ఆశించినంత వర్షాపాతం లేకపోవడంతో బోసిపోయిన చెరువులు కుంటలు ఇటీవల కూర్చున భారీ వర్షాలతో కలకలలాడుతూ కనిపిస్తున్నాయి.ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కేశాపుర్,కోజన్ కోత్తుర్,కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్ ,ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం గ్రామలలో ఇటీవల కురిసిన బారి వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరదనీటితో చెరువులు,కుంటలు మత్తడి దూకుతున్నాయి.చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ అధిక వర్ష పాతం నమోదై వరద పోటెత్తడంతో చెరువులు,కుంటలు, ఇతరత్రా జలాశయాలు పూర్తిస్థాయిలో నిండి మత్తడి మీద నుంచి పారుతున్నాయి.

**చేపల రక్షణ కోసం గంగపుత్రుల చర్యలు...**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో చెరువులు,కుంటలు జలమయమై మత్తడులు దుకడంతో ఆయా గ్రామాల లోని గంగపుత్రులు,మత్స్యకారులు వంతు లావారిగా వెళ్ళి చేపలను రక్షించుకునేందుకు చర్యలు చేపట్టారు .ఈ మేరకు మత్తడుల వద్ద ప్రత్యేక జాలిలను ఏర్పాటు చేసి దిగువకు చేపలు పోకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.భారీగా వర్షపాతం నమోదైతే చేపల రక్షణ కష్టమేనని గంగపుత్ర సంఘం సభ్యులు పేర్కొన్నారు.

**మత్తడులు దుకిన చెరువులు,అదికారుల పరిశీలనలు....**

గత నాలుగు రోజులగా కురుస్తున్న భారీవర్షలతో మండలంలోని చెరువులు మత్తడులు దుకుతున్నాయి.ఇటివల కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,సంబదిత ఎస్సారెస్పీ,నిటి పారుదలశాఖ,రెవెన్యూ,పోలీసు శాఖ,గ్రామపంచాయతీ కార్యలయ సిబ్బంది తో కలిసి గ్రామలలోని చెరువులు, కుంటలను పరిశీలించి ఉన్నత అదికారులకు నివేదిక పంపారు.పలుచోట్ల కోంత మెర చిన్న చిన్న గండ్లు పడ్డట్లు సమాచారం.

## ప్రమాదానికి గురైన తాత్కాలిక ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 29 :** మెట్పల్లి విద్యుత్ కార్యాలయంలో డి ఈ కి మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురైన తాత్కాలిక ఉద్యోగి సంబారి హరీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన భార్యకు ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం కల్పించాలని బాధితుడు హరీష్ తల్లిదండ్రులు సాంబరి చంద్ర శేఖర్ భులక్ష్మి దంపతులు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ రోజువారి కూలీలు చేసుకుంటున్న మాకు కుమారుడు సాంబరి హరిష్ తాత్కాలిక ఉద్యోగిగా పనులు చేస్తు జీవిస్తున్నాము మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో హరీష్ (31) కు కరెంట్ షాక్ తగలడంతో కుటుంబం రోడ్డున పడ్డదని,విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ మెట్ పల్లి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తమను తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం విధ్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో మెట్ పల్లి పటణనికీ చెందిన హరీష్ విధ్యుత్ సహాయక తాత్కాలిక ఉద్యోగి(అన్మాన్ గా) ఐదు సంవత్సరాలుగా విదులు నిర్వహిస్తూ జూన్ 12 న బర్దిపుర్ గ్రామంలో విధ్యుత్ అంతరాయం పనులు చేస్తూండగా కరెంట్ షాక్ తగిలి కరెంటు పోల్ పై నుండీ పడి గాయలవ్వడంతో గ్రామస్థులు క్షతగాత్రుని మెట్ పల్లి పటణంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ రేణ అసుపత్రికి తరలించారని.రెండు నెలలు వైద్యం తీసుకున్నాక రెండు కాళ్లు ఆ చేతనంగా మారి మంచానికే పరిమితం అయ్యాడని అన్నారు. విద్యుత్ అధికారులు నామమాత్రంగా సందర్శించి చేతులు దులుపుకున్నారని అన్నారు.డ్యూటీ టైం అయిపోయిన తర్వాత లైన్మెన్ ప్రాంక్లిన్ విధులకు తీసుకువెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు.విధులు నిర్వహిస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి కింద పడిన నన్ను లైన్మెన్ ప్రాంక్లిన్ పట్టించుకోలేదని హరీష్ అన్నారు. ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారి తనని పరామర్శించలేదని అన్నారు. ప్రస్తుతం తన పరిస్థితి దయనీయంగా ఉందని, భార్య,17 నెలల కూతురు కలదని కుటుంబాన్ని ఆదుకోవాలని భార్యకు ఉద్యోగం ఇప్పించాలని కోరారు.

## ఓటరు లిస్టు పరిశీలన



**చురకలు విలేకరి, బీర్‌పూర్, ఆగస్టు 29 :** బీర్ పూర్ మండలంలోని రంగాసాగర్ గ్రామంలో శుక్రవారం ఓటరు లిస్టును మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ పరిశీలించారు. ఈ నెల 30 వరకు ఓటరు లిస్టు అభ్యంతరాలు తెలిపే అవకాశం ఉందని, గ్రామస్తులకు ఏలాంటి అభ్యంతరాలు ఈ నెల 30 వరకు అభ్యంతరాలు తెలుపాలని కోరారు.

## భక్తులకు అన్నదానం



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 29 :** సారంగాపూర్ మండలంలోని లేచపల్లి గ్రామంలో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.శుక్రవారం టైగర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైగర్ యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కోమటి కొండాపూర్, ఎర్దండి గ్రామాలలో నీట మునిగిన వరి, మొక్కజొన్న పసుపు తదితర పంటలను శుక్రవారం ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. ఎస్సారెస్పీ నుండి గోదావరి నదిలో వస్తున్న వరద ఉదృతి కి కోమటి కొండాపూర్ ,ఎర్దండి గ్రామంలోని గోదారి నదిలో కి వెళ్లకుండా ఆ ఉధృతికి పంట పొలాలలో నీరు నిలువ చేరగా దాదాపు 500 ఎకరాలలో ఈ విధంగా పంట పొలాలలో నీరు చేరడం జరిగింది. ఆయా పంట పొలాలని గ్రామ రైతులతో కలిసి వ్యవసాయశాఖ అదికారులు పరిశీలించారు. ప్రాథమికంగ 500 ఎకరాలుగా ఉన్నట్టుగా అంచనా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోరిగాం రాజు ,ఏఈఓ రవళిక, సాయి కృప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమతతే ఆరోగ్య రక్ష ...!

**-గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్,మ్మకపెట్,ఇబ్రహీంపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో ప్రతి శుక్రవారం గ్రామపంచాయతి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పలు డ్రైనేజీ,నిరు నిలిచిన ప్రదేశాలలో బ్లిచింగ్ చల్లించి దోమల నివరణ చర్యలు చెప్పటారు. పరిసారలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటీంచాలని గ్రామస్తులకు సిబ్బంది సుచించారు.సిజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 29 :** జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో తెలుగు వ్యవహారిక భాష పితామహి అయిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా మరియు జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా తెలుగు అధ్యాపకులు శ్వేత ని వ్యాయామ ఉపాధ్యాయులు ఆల్రౌండర్ గంగాధర్‌ని కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, శంకర్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# యూరియా కొరత... రైతుల కలత...!

**-క్యూలో చెప్పులు వరుస పెట్టిన అన్నదాతలు**

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 29 :** వర్షాకాల నేపథ్యంలో ఖరీఫ్ పనులు జోరందుకున్నాయి. ఈ సమయంలో యూరియా కొరత రైతులను కలవర పెడుతుంది. సీజన్ ఆరంభంలో విత్తన పంటకు యూరియా అవసరం కావడంతో రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు వేకువజామున నుంచే క్యూలో చెప్పులు వరుస పెట్టిన సంఘటన రాయికల్ మండలం అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంద. గోదాముల ముందు గంటల పాటు నిలుచున్నా యూరియా



రాక పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా దొరకని రైతులు కడుపుమండి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వైపరీ కారణమంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో తమకు యూరియా కష్టాలు దాపురించాయని రైతులు వాపోతున్నారు. ఎక్కడ చూసినా యూరియా వెతలే నెలకొన్నాయి. యూరియా కోసం గత నాలుగు రోజులుగా వస్తున్న లభించలేదని సహకార సంఘంలో పంపించేస్తారని పడి కాపులు గంటల తరబడి కాస్తున్న చివరకు యూరియా రాలేదని చెబుతున్నారాని రైతులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని రైతుల పేర్కొన్నారు. రైతుల ఆందోళన తెలుసుకున్న వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఎస్సై సుధీర్, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం రైతులతో మాట్లాడి అందరికీ సరిపడ యూరియా వచ్చేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు.



# శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో గణపతి హెూమం

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 29 :** కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు, గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, ఆ



వినాయకుని కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు. అనంతరం త్రిశక్తి మాతకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. హెూమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, కార్యకర్తలు గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, కార్తీక్, రాం చరణ్, ప్రవీణ్, నరేందర్, అనిల్, సంతోష్, వినయ్, విశ్వతేజ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని సన్నిధిలో కుంకుమ పూజ



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 29 :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో నేతకాని సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోతే సత్యం ఆధ్వర్యంలో సంఘ భవనంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని ప్రతిమ ముందు నేతకాని సంఘ సభ్యులు నిత్యపూజలు చేస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం గణేష్ మండపం వద్ద నేతకాని సంఘ అధ్యక్షుడు మోతే పద్మ -సత్యం దంపతులతో పాటు మహిళలంతా దంపతులతో కలిసి అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించి విఘ్నేశ్వరుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జాడి సుజాత- రాజేశం, నేతకాని సంఘం నాయకులు దర్శనాల నరేష్, చెరుక మల్లేశం, దర్శనాల తిరుపతి, జైన బానయ్య, మోతే భూమేష్, గోల్లె శంకరయ్య, జాడి భూమలింగం, మోతే పోచయ్య లతోపాటు మహిళలు దర్శనాల రాజా రాణి, చెరుక రజిత, దర్శనాల అంజలి, జైన శంకరమ్మ, చెరుక సుమలత, బండారి రమ్య, మోతే పూజిత, జాడి వినోద లతోపాటు నేతకాని కుల సంఘ నాయకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో తెలుగు భాషా దినోత్సవం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 29 :** కోరుట్ల పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం హైస్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న శంకర్ శర్మ మాట్లాడుతూ వ్యావహారిక తెలుగు భాష కోసం కృషి చేసి,తెలుగును అందరికీ దగ్గర చేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మాతృభాష తల్లి లాంటిది,తల్లిని మరువకూడదు, అలాగే తెలుగుభాషను కూడా మరవకూడదని తెలిపారు. తెలుగు ఆచార్యులు కలకుంట్ల నితిన్ కుమార్ మాట్లాడుతూ తెలుగుభాషను కేవలం పండితులకే కాకుండా సామాన్య ప్రజలకూ దగ్గర చేయడంలో గిడుగు రామమూర్తి పంతులు విశేష కృషి చేశారు. ఇతర భాషలను నేర్చుకోవడం మంచిదే, కానీ తెలుగుపై కూడా పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి 5వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన ప్రసంగం అందరి ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు బోధించే పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ఆచార్యులు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సహకార సంఘ సీఈఓ బదిలీ




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని సహకార సంఘ సీఈవోలు శుక్రవారం బదిలీ అయ్యారు. మంత్రి సతిష్ కుమార్ ఇబ్రహీంపట్నం సహకార సంఘం నుండి భూషణ్ రావుపేటకు, యామపుర్ లో పనిచేస్తున్నా సిఇఓ నేమురి మహేందర్ నందగిరి సహకారసంఘం కు, తిమ్మాపూర్ సహకారసంఘ సిఇఓ పండుగ సంపత్ ముత్యంపేట సహకారసంఘం ల కు బదిలీ అయ్యారు. బదిలీ ఉత్తర్వులను కరీంనగర్ జిల్లా సహకార సంఘ సీఈవో సత్యనారాయణ చేశారు.

## రాజకీయ పార్టీలతో ఎన్నికల సన్నాహక సమావేశం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 29 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎంపీపీ కార్యాలయంలోశనివారం ఉదయం, 11 గం, కు స్థానిక ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు ముసాయిదా ఓటర్ లిస్ట్, పోలింగ్ స్టేషన్లు, తదితర అభ్యంతరాలపై వివిధ రాజకీ య పార్టీల నాయకులతో చర్చించి, సూచనలు స్వీకరించ డానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు, ఎంపీడీఓ కృపాకర్ తెలిపారు. పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఈ సమావేశానికి విధిగా హాజరు కావాలని కోరారు.

## భార్య హత్య కేసులో భర్తకు జీవితఖైదు, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 29 :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ఆరిపెల్లి సత్తయ్య అనే వ్యక్తి తన భార్య సుధారాణిని 2020 ఆగస్టు 16వ గొంతుకోసి హత్య చేశాడు. ఈ కేసులో మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఆరోగ్యం కేసు నమోదు చేయగా, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణకుమార్ దర్యాప్తు చేపట్టి సాక్ష్యులను కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి నేరం రుజువు కావడంతో నిందితుడు అరిపెల్లి సత్తయ్యకు జీవితఖైదు, రూ.2500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ వారు నేర నిరూపణ చేసి ఖచ్చితంగా శిక్షలు పడేలా చూస్తారన్నారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్, సీఐ కృష్ణ కుమార్, ఎస్ఐ ఆరోగ్యం, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్లను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## వైభవంగా కుంకుమ పూజ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 29 :** జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద శుక్రవారం వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. తిగుళ్ల విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల అద్యక్షులుఅయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాంద్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు, మహిళా కమిటీ సభ్యులు బల్మూరి సరళ , బోయిన్పల్లి హరిప్రియ,ఆయిల్నేని శ్రీలత, సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు , ముప్పాళ్ళ రామచందర్రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగి రామారావు, ప్రధాన కార్యదర్శి మాదాడి సతీష్ రావు, ఉపాధ్యక్షులు సత్యం రావు, రమేష్ రావు, సంతోష్ రావు, కోశాధికారి పైడిపల్లి సత్యనారాయణ రావు, కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు, నర్సింగరావు, రవీందర్ రావు, శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితా ప్రదర్శన

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఓటర్ల జాబితా ప్రదర్శన పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాను వార్డుల వారీగా ప్రచురించిన జాబితాను అభ్యంతరాల నిమిత్తం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నిమిత్తం అసెంబ్లీ ఓటర్ల జాబితాను



ఆధారంగా తీసుకొని గ్రామపంచాయతీ వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించగా వాటిని కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నామని కార్యదర్శి పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి పై అధికారులకు నివేదించనున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఎల్లారెడ్డిపేట మేజర్ పంచాయతీ ఓటర్లు తమ ఓటును చూసుకొని తప్పులు గాని సవరణలు గానీ ఉంటే తమ అభ్యంతరాలను వెల్లడించాలని. ప్రదర్శన జాబితా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల్లోపు గ్రామపంచాయతీ ఆవరణలో ఓటర్లు ఆగస్టు 30 లోపు తెలియజేయాలని మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పత్రిక ప్రకటనలు తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ, బిల్ కలెక్టర్ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ కటకం రామచంద్రం, మాజీ వార్డు సభ్యుడు బాధ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# గల్లంతైన వ్యక్తి ఆచూకీకై ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

**-ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 :** ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట



మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

# ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు తెలియజేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29 :** ఎవరైనా బయట వ్యక్తులు చెడుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు తెలియజేయాలని పెద్దపల్లి జిల్లా షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, రంగంపల్లి లోని మైనారిటీ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని,



మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు, హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంబయ్య పార్థదేహానికి పూలమాల వేసిన సేవాదళ్ నేత బొచ్చు చందర్

**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఆగస్టు 29 :** పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిఏసిఎస్ మాజీ ఛైర్మెన్, డిసిసిబి డైరెక్టర్ పూజారి సాంబయ్య గౌడ్ మరణించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడుగా, బీసీ హక్కుల నేత, గౌడ్ సంఘం నేత పూజారి సాంబయ్యగౌడ్ అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు చైర్మన్‌గా ఉన్న కాలంలో రైతులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, రంజాన్ అలీ, ఎస్టీ సెల్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, రిటైర్



కో ఆపరేటివ్ అధికారి శంషుద్దీన్, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన భాషగా తెలుగు తేజస్సును లోకానికి చాటుదాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 29 :** వేల ఏండ్ల చరిత్ర గలిగిన ప్రాచీన భాష తేట తెలుగులో ఎన్నో విశిష్ట లక్షణాలు ఉన్నాయని, ఆ తేజస్సును ప్రపంచానికి చాటి చెప్పాల్సిన బాధ్యత ఈతరంపై ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పెద్దపల్లి మండలం మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వ్యవహారిక భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వాడుక భాషా ఉద్యమానికి మూలపురుషుడైన గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన భాషా సేవను మననం చేసుకున్నారు. కమ్మనైన అమ్మ భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్, దబ్బెట రాములు, కూకట్ల తిరుపతి, సాదుల వెంకటేశ్వర్లు, అంకతి సంజీవ్, లోకె సదానందం, బాదం జ్యోతి, మానుపాటి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ విమర్శలు మానుకోవాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగసముద్రం సందర్శించిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ శుక్రవారం కేటీఆర్ చేస్తున్న విమర్శలు మానుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగసముద్రం పరిధిలోని ఏడు గ్రామాలలో 2500 ఎకరాల భూమికి జీవనాధారంగా ఉందన్నారు పూర్తిస్థాయి నీటిమట్టం రావడంతో అలుగులు పారుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించడం జరిగిందన్నారు గంభీరావుపేట మండలంలోని నర్మాలలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు గతంలో 15 సంవత్సరాలు అధికారంలో ఉండి తొమ్మిదవ ప్యాకేజీ పను లను పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యేగా మిగిలిపోవడం జరిగిందన్నారు నర్మాలప్రాజెక్టు కింద లింగన్నపేట వద్ద బ్రిడ్జిలు కట్టక ఈ ఇబ్బందికరమైన పరిస్థితులు దాపూరించాయని అన్నారు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేస్తూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రిని విమర్శించడం అదేపనిగా పెట్టుకోవడం జరిగిందన్నారు.

## మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 29 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముక్ల లో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో 6వతరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నాయని ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్మిషన్ పొందుటకు విద్యార్థులు. టి.సి సర్టిఫికెట్ లతో పాఠశాలను సంప్రదించగలరని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9908020318, 9642428225. నెంబర్ల ను సంప్రదించగలరు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 29 :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో ని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు . ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, ఎంపిడిఓ పత్తి రవీందర్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 29 :** కోరుట్ల పట్టణంలోని తాడ్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని తాళ్ల చెరువును ఈరోజు సందర్శించిన తర్వాత పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో జుబ్బాడి రత్నాకర్‌రావు మంత్రిగా పనిచేసిన సమయంలో ఈ చెరువును అభివృద్ధి పరచడం కోసం 28 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించామని నిధుల సమస్యతో ఆ సమయంలో పనులు ముందుకు సాగ లేదని ఆ తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెరువును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ చెరువు అభివృద్ధి కోసం మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం తగిన అంచనాలను రూపొందించాల్సిందిగా అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షుడు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ.వసీమ్ లక్ష్మీనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యతోపాటు యువత క్రీడారంగల్లో రాణించాలి

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 29 :** విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు,యువత రాణించాలని ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ అన్నారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం అల్లీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి అనంతరం చేపట్టిన 2కె రన్‌ను ఉపాధ్యాయ బృందం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. క్రీడాకారులను తయారు చేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో



పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. డి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్,ఎం. శ్రీనివాస్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 29 :** మెట్‌పల్లి పట్టణంలోని సామాజిక వైద్యశాలను శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్.లత సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ రూమ్ సందర్శించి చేస్తున్న వంటలను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న సామాజిక వైద్యశాలను సందర్శించి పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ అమరేశ్వర్, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, విష్ణు, ముజీబ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతికి 108 బోగాలతో పూజ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 29 :** జగిత్యాల రూరల్ మండలం పొలాసలో కొలువై ఉండగా ప్రతి శుక్రవారం మహిళలు శ్రీ లలితామాత సహస్ర నామ పారాయణం చేయడమే కాకుండా శ్రీ చక్రాలకు కుంకుమ పూజ నిర్వహించారు. 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాతా దేవాలయంలో నెలకొల్పిన గణపతికి 3 వ రోజు మాతలు 108 బోగాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10 గంటల నుండి శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం మణిద్వీప వర్ణన పారాయణం 11 గంటలకు కుంకుమ అర్చన చేశారు. భక్తులు నక్షత్ర హారతి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా మాత దేవాలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యలు, ట్రస్ట్ సభ్యులు,దేవాలయ కమిటీ సభ్యులు, పాంపట్టి సులోచన, ఉటూరి కళ్యాణి, మార రాజేశం,ఆడెపు వనజ, ఉటూరి అర్చన, ప్రసన్న, మహిళలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చురకలు విలేకరి,బీర్పూర్, ఆగస్టు 29 :** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పిటిసి కొల్ముల రమణ అన్నారు. శుక్రవారం బీర్పూర్ మండలంలోని గోదావరి తీర ప్రాంత గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను రైతులతో కలసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయని, ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా" వేయించి రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ. 25 వేల నష్ట పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 29 :** కొడిమ్యాల మండల కేంద్రంలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహ మండపాలను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలో ఎంతో భక్తి శ్రద్దలతో ఘనంగా వినాయకుడి నవ రాత్రులు నిర్వహించడంలో యువత చూపుతున్న ప్రత్యేక చొరవను అభినందించారు. ఆ లంబోదరుడి ఆశీస్సులు అందరిపైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, కొండగట్టు ఉత్సవ కమిటీ సభ్యులు కోడూరి రాజేష్, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ యంపిటీసీ జామల్పూరి రాజేశ్వరి రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి నాయకులు, ప్రసాద్, గోల్కొండ రాజు, గుడి రమణ,సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం సత్తయ్యకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 29 :** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని సత్తయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## మోడల్ స్కూల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు

చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 29 : రాయికల్ మండల ఇటిక్యాల్ మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొల్లూరి సంతోష్ అన్నారు. మోడల్ స్కూల్ లోని 6వ తరగతిలో 43,7వ తరగతిలో47,8వ తరగతిలో 27,9వ తరగతిలో10,10వ తరగతిలో09, ఇంటర్ మొదటి సంవత్సరం 44,ద్వితీయ సంవత్సరం 57 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులు అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన

# వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కే హరిత

**-వాణిజ్య పన్నుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**





**చురకలు విలేఖరి,హుజూరాబాద్, ఆగస్టు, 29 :** మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఒక సమావేశం ఉద్యోగ సంఘాలతో పాటు కమిషనర్ కే హరిత తో పాటు తెలంగాణ రాష్ట్ర అంతట జాయింట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరిత తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల కు సంబంధించిన కొంతమంది ఉద్యోగులకు పని చేసేది ఒక ప్రాంతం నెల జీతం తీసుకున్నది ఇంకో ప్రాంతం ఇలా కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతున్న వాణిజ్య పన్నుల శాఖలో మ్యాపింగ్ సమస్యను ఎంతో చొరవ తీసుకొని పరిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వీ తో పాటు వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కమిషనర్ కే హరిత అడిషనల్ కమిషనర్ సెక్రెటరీ గీత అడిషనల్ కమిషనర్ సునీత వీరి యొక్క చొరవతో ఉద్యోగులకు సంబంధించిన మ్యాపింగ్ సమస్య పరిష్కారం చేయటంలో చొరవ తీసుకున్న వీరికి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి సీఈఓ స్థాయి వరకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని మరియు ఇదే శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా తొమ్మిది సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని వెంటనే బదిలీలు చేపట్టాలని వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగుల భర్తలు అదే ప్రాంతంలో ఏదైనా శాఖలో పనిచేస్తున్న వారిని వారు కోరుకున్న ప్రాంతాలలో వారిని అక్కడే బదిలీలు చేపట్టాలని మరియు వాణిజ్య పన్ను ల శాఖలు ఉద్యోగ సంఘాలలో పనిచేస్తున్న సంఘ నాయకులకు కూడా బదిలీలలో వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేపట్టాలని వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కమిషనర్ కే హరితకు అడిషనల్ కమిషనర్ గీత తో పాటు సునీత వారిని కోరడం జరిగింది.

## వినాయకుడికి సువర్ణ పుష్పాలతో అభిషేకం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 29 :** మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి పెరుగు అభిషేకం, వెండి వినాయకుడికి సువర్ణ పుష్పాలతో అభిషేకం అష్టోత్తర శతనామావళి ప్రతిరోజు సాయంత్రం ఊంజల సేవ కార్యక్రమాలు పురోహితులు మారుతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ మైలారపు లింబాద్రి, గౌరవ అధ్యక్షులు మహాజన్ నర్సింహులు, కోట గంగాధర్ హాజరయ్యారు. మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు రాంబాబు సంతోషిని దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మహాజన్ శిరీష రామకృష్ణ, బండారి గోపి హరీష, బండారి ప్రసాద్ రేవతి, చాద చందు, గంప శ్రీనివాస్, కట్కం శంకర్, చాద సురేష్, కొత్త నవీన్, దొంతుల లక్ష్మీనారాయణ, కోట కిరణ్ కుమార్, చింత లవ కుమార్, చిటిమెళ్ళి శ్రీనివాస్, సాయి ప్రసాద్, పుల్లూరి నవీన్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## 20 మందికి నంది పురస్కారాలు ప్రధానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 29 :** వివిధ రంగాల్లో అనుభవమున్న ఎందరో కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది.సెప్టెంబర్ 4 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్ )లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు నంది పురస్కారాలు అందిస్తున్నట్లు జగిత్యాలలో శుక్రవారం రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ లు వెల్లడించారు. ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో పాటు పలువురు హాజరువుతున్నారని తెలిపారు.

## ఓటర్ లిస్టులో తప్పులను సవరించాలి

**-ఇన్చార్జి ఎంపిఓ అల్వాల మారుతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29 :** తమ తమ గ్రామాల్లోని ఓటర్ లిస్టుల తప్పు ఒప్పులను సవరించాలి అని ఇన్చార్జి ఎంపీఓ అల్వాల మారుతి అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఓటర్ల వేరే వార్డులో ఉంటే వారి సొంత వార్డు లోకి సెక్రటరీలు మార్చాలని కోరారు. అలాగే ఏదైనా తప్పు ఒప్పులు దొర్లినచో వాటిని సరిచేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండదని వెంట వెంటనే మురికి కాలువను శుభ్రపరచాలని బ్లీచింగ్ పౌడర్ వేయాలని కోరారు. దోమలు పెరుగుదలకు నివారించాలని వాటికి ఫాగింగ్ చేయాలని అన్నారు. సరైన సమయంలో ఇంటి పన్నులు వసూలు చేసి ఆయా ట్రెజరీల్లో జమ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అల్లి రామ్మోహన్, అంబటి శంకర్, జంజర్ల అమల, సూది రెడ్డి ప్రవళిక, అమీనా భాను, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి సోదరుని దశ దిన కర్మకు రాజకీయ,అధికారవర్గాల హాజరు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 29 :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు రాజేశం దశ దిన కర్మకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, జిల్లా స్థాయి అధికారులు,పోలీసు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అలుగునూరులోని శ్రీలక్ష్మి నరసింహా గార్డెన్లో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నరసింహులు,మాజీ ఎమ్మెల్సీ ధర్పల్లి రాజేశ్వరరావు తదితరులు రాజేశం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే రాజేశం కు నివాళులు అర్పించిన వారిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ సంజీవ్ కుమార్ ఝా, సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ భగవతి గీతే,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ కుమార్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తానాజీ,నగర ఏసీపీ వెంకట రమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సిద్దిపేట రూరల్ ఏసిపి రవీందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మెన్నేని రోహిత్ రావు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,స్టేట్ హౌసింగ్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణా రావు,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి ఊట్కూరి నరేందర్ రెడ్డి,ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్,ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుడు అంబటి జోజిరెడ్డి, టీడీపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్,నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్,ముస్కు ఉపేందర్ రెడ్డి,ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్లు పులికృష్ణ, మరి ఓదెల యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ లు కోరం రాజిరెడ్డి, జిల్లా ప్రభాకర్ రెడ్డి, అనంతగిరి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మనవేని రమేష్ యాదవ్, బండి మల్లేశం, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి, తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజిత్ రావు, కోండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో శ్రీ మహాగణపతికి మహా నైవేద్యం



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఆగస్టు, 29 :** గణనాధుని పూజ వలన సకలశుభాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు భాగంగా వేడుకగా ఏర్పాటు చేసినటువంటి మహా నైవేద్య మహోత్సవ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధునికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను చాలా గొప్పగా వేడుకగా,కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చేయడం ఒక గొప్ప సాంప్రదాయంగా వస్తున్నదని వారు గుర్తు చేశారు. స్వామివారిని అన్నివేళల్లో కొలిచిన వారికి అన్ని వేళల్లో శుభాలతో పాటు విజయాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెదలాలని మరియు ప్రేమ ఆప్యాయతలను పంచాలని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు సుమారు 120 రకాల నైవేద్యాలను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించారు.స్వామి వారికి ప్రీతికర మైనటువంటి మోదకాలు, ఉండ్రాళ్ళు, పాయసం, చక్కెర పొంగలి, పులిహోర, జిలేబి, బాదుషా, శనిగలు, గరిజెలు, మక్క గారెలు, పూరి, చపాతి, చకినాలు, అప్పాలు, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలు, చాక్లెట్లు తదితర ప్రసాదాలను స్వామి వారికి సమర్పించడం జరిగిందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే అందించాలి**

**-గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 :** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్,పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్‌డేట్ చేయడం జరుగుతుందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 12 మండలాల పరిధిలో 260 గ్రామ పంచాయతీ లలోని 2268 వార్డులలో 3,52,134 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని,రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని,ఆగస్టు 31లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2268 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు.600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నామని ,జిల్లా ఎక్కడైనా అదనపు పోలింగ్ కేంద్రం అవసర మంటే వివరాలు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి షరీపుద్దిన్,డివిజనల్ పంచాయతీ అధికారి నరేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేషుని కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 29 :** విఘ్నాలు తొలగించే వినాయకుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కోరారు.శుక్రవారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు.ఈ సందర్భంగా విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయకునితో విఘ్నాలు తొలగి అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరారు.ఈ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఇదే సంతోషంతో నిమజ్జనం కార్యక్రమం కూడా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గాంధీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఓడ్నాల ప్రవల్లిక, మాజీ కౌన్సిలర్ వికె రవి, ఉత్సవ సమితి సభ్యులు గుడిమళ్ల కుమార్, కొమురోజు మధుకర్,రేపాలరమేష్,బండారి రాజేశం, కొమురోజు సుమన్, పురోహితుడు మంథని రవి, తదితరులు పాల్గొన్నారు.

**రైతాంగాన్ని ఆదుకుంటాం : మంత్రి శ్రీధర్ బాబు**

మంథని టౌన్: మంథని లోని రావుల చెరువు కట్ట గణేశ్ మండపంలో గణపతి హెూమము లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని గణేష్ హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా దుష్టశక్తులను తరిమి వేసి ప్రభుత్వాన్ని ముందుకు నడిపే విధంగా చూడాలని భగవంతున్నీ ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అనుకోకుండా భారీ వర్షాలు కురవడం వల్ల ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పంట పొలాల్లో నీరు చేరి రైతాంగం నష్టపోయిందని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా పరిహారం చెల్లించి ఆదుకుంటాం అని అన్నారు.

## మార్కెట్ యార్డ్ కొరకు కలెక్టర్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 2 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొరకు భూమి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ను కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిశారు.జిల్లా కలెక్టరేట్లోమర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధి జల్లిపల్లి లో 41 సర్వే నెంబరు నందు ఉన్నటువంటి ఐదు ఎకరాల 30 గుంటల స్థలంలో 20 గుంటలు స్మశాన వాటికపోగా ఐదు ఎకరాల స్థలాన్ని జూలపల్లి గ్రామానికి చెందిన వరి కొనుగోలు కేంద్రాన్ని వాడుకోవడం జరుగుతుంది. ప్రస్తుత భూమిని 20 సంవత్సరాల నుండి సింగరేణి ఖాళీగా ఉంచడం వలన అట్టి భూమి గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉంటోంది. దీంతో ఆ యొక్క భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించవలసిందిగా ఏఎంసీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును కోరగా ఆయన ఆదేశానుసారం జిల్లా కలెక్టర్కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులతో చర్చించి వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగారం మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, బాత్రపు శంకర్, చొప్పరి శేఖర్, కామెరా నరేష్ తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు సరికావు



**- మాజీ కౌన్సిలర్లు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 29 :** మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యపై కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, పైల్ల వెంకట్ రెడ్డి, యాదగిరి నాయక్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మరియు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం ఖండించారు. పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ...కమిషనర్‌పై వచ్చిన ఆరోపణలు నిరాధారమని వారు స్పష్టం చేశారు.అభివృద్ధి పనులే లక్ష్యంగా కమిషనర్ సమ్మయ్య హుజురాబాద్ మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా మార్చడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఆయన ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచే రోడ్లపై ఉంటూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.పట్టణంలోని మూడున్నర కిలోమీటర్ల డివైడర్లను అందంగా తీర్చిదిద్దడం,స్వచ్ఛ హుజురాబాద్ లో భాగంగా ఎగ్జిబిషన్లు, చిన్నారులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం వంటివి ఆయన ఘనతగా చెప్పారు.వర్షాకాలానికి ముందే మురికి కాలువలను శుభ్రం చేసి దోమల సమస్యను తగ్గించారని, అలాగే వంద శాతం ట్యాక్స్ వసూలు చేసి ప్రతి ఇంటికీ మంచినీరు అందేలా చూస్తున్నారని ప్రశంసించారు. గతంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల జీతాలను ప్రతినెలా చెల్లిస్తూ, వారిని స్వచ్ఛ హుజురాబాద్‌లో భాగస్వాములను చేశారని తెలిపారు. పైప్‌లైన్ లీకైన వెంటనే మరమ్మతులు చేయిస్తున్నారని,ఇలాంటి మంచి పనులు చేస్తున్న కమిషనర్‌పై తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. కమిషనర్ కార్యాలయంలో పెళ్లిరోజు వేడుకలు జరిగాయని వచ్చిన తప్పుడు కథనాలను నాయకులు తీవ్రంగా ఖండించారు. తాము శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లగా, ఆయన వాటిని సున్నితంగా తిరస్కరించారని స్పష్టం చేశారు. కమిషనర్ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని కోరారు.

## హుజురాబాద్ విద్యార్థిని "డాక్టర్ దర్శిత"కు నీట్ పీజీ ఎంట్రన్స్‌లో ర్యాంక్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 29 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థిని దర్శితా రాథోడ్ ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన నీట్ పీజీ ఎంట్రన్స్ లో 2680 ర్యాంకు సాధించింది. పట్టణానికి చెందిన, హనుమకొండలో ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్గా పనిచేస్తున్న అజేంద్ర కుమార్ రాథోడ్, హనుమకొండ ఆదర్శ లా కళాశాల ప్రిన్సిపల్ ప్రతిభా రాథోడ్ కుమార్తె అయిన డాక్టర్ దర్శితా రాథోడ్ ఎంబిబిఎస్ ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో పూర్తిచేసింది. ఆమె ప్రాథమిక విద్యాభ్యాసం హుజురాబాద్ లో చేయగా, ఉన్నత విద్యతో ఇంటర్మీడియట్ హన్మకొండలో పూర్తిచేసింది. దర్శిత రాథోడ్ నానమ్మ మంజుల రాథోడ్, హుజురాబాద్ మండల వైస్ ఎంపీపీగా గతంలో పని చేశారు.దర్శితకు వచ్చిన ర్యాంక్ ప్రకారం ఉస్మానియా కళాశాలలో జనరల్ సర్జన్ చేయడానికి ఆసక్తి కరంగా ఉన్నట్టు తెలిపింది.అజేంద్ర కుమార్ రాథోడ్ సోదరి డాక్టర్ నిరూపమ రాథోడ్ కూడా ఉస్మానియా లో గతంలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అజేంద్రకుమార్ రాథోడ్ కూడా ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు.

**పలువురి అభినందన**

హుజురాబాద్ కు చెందిన దివంగత మహేంద్ర కుమార్ రాథోడ్ మంజుల రాథోడ్ దంపతుల మనుమరాలు డాక్టర్ దర్శితా రాథోడ్ నీట్ పీజీ ఎంట్రన్స్‌లో 2680 ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ట్రాన్స్కో డైరెక్టర్ తలకోక్కుల మధుసూదన్, విశ్రాంత నేవీ డైరెక్టర్ బహునూతుల రమేష్ నాయుడు , విశ్రాంత డిసిపి బెదరకోట జనార్ధన్, విశ్రాంత డిప్యూటీ డిఇఓ ఆలేటి మదన్మోహన్ రెడ్డి,ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ పురమ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరెడ్ల శ్రీధర్, పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ వడ్డీ సాల్మన్ రాజు,తదితరులు అభినందించారు.